# సారీ ఆంటీ

ఆర్. పద్మజా చౌదరి

కళ్ళ ముందు పీడకల కదలాడుతున్నట్లు కెవ్వున కేకేసింది శృతి. దిక్కులు పెక్కటిల్లిన ఆమె కేకకు లేచి మంచం మధ్య కూర్చున్నాడు సంజయ్. డబుల్ కాట్‌కూ, డ్రెస్సింగ్ టేబిల్‌కూ మధ్య మతిపోయినదానిలా నిల్చుని ఉంది శృతి. ఆమె ముఖమంతా స్వేదంతో తడిసిపోయింది. అనేక భీభత్స భావాలతో బెదరిన మనఃస్థితిని ఆమె కళ్ళు చాటుతున్నాయి.

"శృతి! ఏమయ్యింది! ఎందుకలా ఉన్నావు?" ఆమె సమీపిస్తూ అడిగాడు.

"సంజయ్" అంటూ అతని ఛాతి మీద తలవాల్చి భోరుమంది.

"వల్లని ఈ శారద రాత్రి ఆ వెమటలేమిటి? పెద్ద పులిని మాచినట్లు అలా బెదరిపోతున్నావెందుకు?" లాలనగా ఆమె భుజం చుట్టూ చెయ్యివేశాడు.

"పాప... పాప లేదు.."

కొరడాతో కొట్టినట్లు ఉలిక్కిపడ్డాడు. ఖాళీ ఊయల వెక్కిరిస్తూ కనుపించింది. ఇది నిజమా? అతని మాటలు, అస్పష్టంగా ఉన్నాయి.

గదంతా కలియ తిరుగుతున్న భర్తతో "అంతా చూశాను... అంది".

సంజయ్ గదికి రెండు వైపులా గోడలనంతా ఆక్రమించుకున్న కిటికీలను జాగ్రత్తగా పరిశీలించాడు. గడియలు లోపలి నుండి పెట్టబడి ఉన్నాయి. పాపకు కోల్డ్ కొద్దిగా ఎఫెక్ట్ అయ్యిందని విమలాదేవి వుయ్యాలలో వెచ్చగా ఉండేలా ఏర్పాటు చేసి, కిటికీ తలుపులు మూసి మరీ వెళ్ళింది. బయట బాల్కనీలోకి లోపల స్టెయిర్ కేస్ గదిలోకి మధ్య నున్న తలుపులు రెండూ వేసినవి వేసినట్లే ఉన్నాయి. పిల్లి కాదు కదా బల్లి అయినా దూరను అవకాశం లేదు.

శోక తప్త హృదయంతో విలవిలాడుతూ నిలువునా వణికిపోతున్న భార్యను వోదార్చి సపర్యలే చేయాలో అర్ధరాత్రి అదృశ్యమైన తొలకరి పంట కోసమే గాలించాలో అతనికి పాలుపోలేదు. కర్తవ్య విమూఢుడై తలుపులు తెరచి బయటకు వస్తుంటే శృతి అడ్డువెళ్ళి అతడ్ని గట్టిగా పట్టేసింది. పసిపాపలా పెనవేసుకున్న ఆమె తల నెమ్మదిగా నిమిరాడు. ఆ స్పర్శతో ఆమెలో కొద్దిగా చలనం కలిగి మామూలు స్థితికి చేరుకుంది.

"వెళ్ళకు సంజయ్ బయట దయ్యం ఉంది"

"యూ..సిల్లీ"

"నిజం. నిజంగానే దయ్యం ఉంది. ఆంటీ ఈ ఇలు కొంటున్నపుడే అందరూ అన్నారు."

"దయ్యం ఉన్నమాటే నిజమైతే వాటికోసం మనం తలుపులు తెరవక్కర్లేదు. అవే తెరచుకుంటాయి. నేను వెళ్ళి ఆంటీని పిలుస్తాను. నన్ను వదులు"

"ఊహూ"

అతడు ఆమెను కూడా నడిపించుకుంటూ మెల్ల గదిలోకి వెళ్ళాడు. అతడు పెట్టిన పొలికేకకు నిద్రావస్థలో ఊగుతున్న ఆ ఇల్లు మత్తును విదిలించుకుని లేచింది. ఆంటీ విమలా దేవి తన గదిలోంచి ఒక్క ఉదుటున వచ్చి స్టెయిర్ కేస్ క్రింద నిలబడింది. పనివాళ్ళు గౌరి, రత్తయ్య, యేసునాథం, సులేమాన్ ఒకేసారిగా వచ్చి అమ్మగారి ప్రక్కన చేతులు కట్టుక నిల్చున్నారు.

"ఏమైంది సంజూ?"

"పాప మిస్సయ్యింది అంటే శృతి నన్ను క్రిందకు దిగనివ్వటం లేదు" ఆ రెండు ముక్కలు చాలు విమలా దేవికి పరిస్థితి పూర్తిగా అర్థం కావడానికి. అరవై సంవత్సరాల కాయాన్ని త్రుటిలో శృతి వద్దకు చేర్చింది.

శృతిని అక్కున చేర్చుకుంటూ "డోంట్ వర్రీ మై చైల్డ్" అంది వెంటనే పాపకోసం ఇల్లంతా తోటంతా గాలించమని ఆజ్ఞ జారీ చేసింది.

"ఆంటీ నేను పోలీస్ రిపోర్ట్ ఇస్తాను".

ఫోన్ చేయబోతున్న అతన్ని వారించింది. "మన పాప పరిసరాల్లోనే ఉండాలని నాకెందుకో గట్టి నమ్మకంగా ఉంది. మీరు వెళ్ళి వెతకండి దొరక్కపోతే అప్పుడిద్దాం రిపోర్ట్.

సెర్చ్‌లైట్లు తీసుకుని బయలుదేరిన సర్వెంట్సును అనుసరించాడు సంజయ్.

**భర్త మరణంతో విమలాదేవి మనసు మూగబోయింది. జీవనసరళి మారిపోయింది. స్తబ్దుగా నిల్చున్న తోటలో శృతి రాకలో కోయిల గానం వినిపించింది. ఎన్నో సంవత్సరాల తరువాత అక్క మోములో చిరునవ్వు వచ్చింది.**

ఆరు మాసాలనాడు విమలాదేవికి ఆరో ప్రాణంగా జన్మించింది శృతి. ప్రొద్దున్న లేచి చిన్న స్మృతిని చేతుల్లోకి తీసుకొని, హృదయానికి హత్తుకొని ముద్దాడనిదే ప్రొద్దు గడవదు విమలాదేవికి. నిద్రలేవగానే ఆమె కళ్ళను పరిచితమైన అమ్మ కోసం గాలించి ఆమె కనపడగానే పట్టేశాను చూశావా?" అని నవ్వుతాయి.

ఆంటీని చూశాక శృతికి సగం ధయిర్యం వచ్చింది. ఆమె చెప్పింది విన్నాక పూర్తి ధయిర్యం కలిగింది.

'ఇదంతా ఏదో దయ్యం పనే ఆంటీ మనం ఈ ఇల్లు కొనకుండా ఉండాల్సింది"

విమలా దేవి చిన్నగా నవ్వింది.

"నిజం ఆంటీ మా కాలేజీలో కూడా.."

ఆమె మాటను పూర్తి చేయనివ్వకుండా "ఫర్‌గెటిట్ బేబీ... నీ పాపను నీ వొళ్ళో ఉంచే పూచీ నాది" అంది.

శృతి విమలాదేవి చెల్లెలు కూతురు. ఆమె యౌవ్వనవతిగా ఉన్నప్పుడు అందరి ఆడపిల్లల మాదిరి అందంలో గాక ఎదుటి వార్ని మేధస్సులో ఆకర్షించుకో గలిగింది. మాట్లాడడం ఒక కళ అని ఆమెను విన్నవారు గుర్తు చేసుకుంటారు. సామాన్యమైన అందచందాలలో సాధరమైన అలంకరణలో చూపులకు ఒక మోస్తరుగా అగుపించే ఆమె గుణగణాలలో తనకంటూ ప్రత్యేకతను సంపాదించుకుంది. అందరి బడి పంతుళ్ళలానే ఆమె తండ్రి చాలీ చాలని జీతాలతో ఉండీ లేని బ్రతుకును సాగదీసేవాడు. హఠాత్తుగా వారి జీవితాల్లో కనులు మిరిమిట్లు గొలిపే మెరుపు మెరిసింది. ఆయనకేమీ పాలుపోక కన్నులు నులుముకుంటూ నిల్చుండి పోయారు.

"నేనాయన్ను ... చేసుకుంటాను నాన్న" ముందుకొచ్చి ధయిర్యంగా అంది.

ఆమె తల్లి గొంగళి పురుగు ప్రాకినట్లు చీదర పడింది. సనాతన బ్రాహ్మణ కుటుంబం. పైగా ఆమె కాక ఇంకా నలుగురు పిల్లలు.

"డబ్బు కోసం కక్కుర్తి పడకు విమ్మీ. ఒక్కొక్కసారి ఆ డబ్బు వురేసుకోను తాడు ముక్క కొనడానికి కూడా పనికిరాదు" అంది తీవ్రంగా

'డబ్బుకు నేను తలవొగ్గడం లేదు. ఆయన విశిష్ఠత పట్టణంలో అందరికీ తెలిసింది. ఆయన వ్యక్తిత్వం నన్ను ఆకర్షించింది. కోరి వచ్చిన వ్యక్తిని కుత్సిత కారణాలతో త్రోసి వేయలేను.

ఆమె తండ్రి ఏమీ అనలేదు.

తల్లి నెత్తీ, నోరు బాదుకుంటూ ఉండగానే విమలాదేవి వివాహం షకీల్ అహ్మద్‌తో నిరాటంకంగా అత్యంత వైభవోపేతంగా జరిగిపోయింది. నగరంలోని విశేషించతగ్గ వ్యక్తుల్లో ఆయన వొకరు. ఈ పెళ్ళికి వచ్చిన ప్రముఖులంతా వారి జీవితాన్ని తెలిసీ తెలియకుండా నిశితంగా గమనిస్తూనే ఉన్నారు. ఒకటి రెండు సంవత్సరాలు ఉత్కంఠంతో గడచిపోయాయి. ప్రజలు ఈ విషయం మర్చిపోయారు. విమలాదేవి తల్లిని మాత్రం భయం వీడలేదు. ఆ భావం కలిగిన ప్రతి సారీ ఆమె హృదయ స్పందన క్రమం తప్పుతుంది.

"తురకవాడు.. నలుగురు పెళ్ళాల్ని ఉంచుకోచ్చును. నీ బ్రతుకు బండలౌతుందే విమ్మీ" అని బావురుమనేది ఉన్నట్టుండి.

విమలాదేవి నవ్వే జవాబు.

"మాట్లాడవేమే?"

'ఏం చెప్పనమ్మా? నేనేమి చెప్పినా నమ్మవు పైగా మొగుడ్ని వెనకేసుకొస్తున్నావు అంటావు. కాలమే నీకు జవాబు చెప్తుంది. అవును! కాలమే జవాబిచ్చింది.''

నలభై సంవత్సరాలు నిండకముందే అంతుపట్టని వ్యాధితో పకీర్ అలమటించినప్పుడు, అంతులేని అతని ధనరాశి అపురూపమైన విమలా దేవి అనురాగం అతడ్ని రక్షించలేకపోయినప్పుడు మనో వ్యాధితో మంచమెక్కింది తురక అల్లునిగా అతడ్ని నిరసించిన అత్తగారే.


''అక్క ఆస్తి దక్కక ఎటు పోతుందని?'' ప్రశ్నించలేదు. తన మాటలతో వాళ్ళు తమ అభిప్రాయాలను మార్చుకుంటారా?

ఆ చిన్ననాటి శృతి తన చేతుల్లో ఉన్నట్లే అనిపిస్తుంది. విమలా దేవికి స్మృతిని చూచినప్పుడంతా.

'శృతీ! ఇదిగో నీ పాప' పదినిమిషాల్లో విజయ గర్వంతో వచ్చాడు సంజయ్ పాపను హృదయానికి హత్తుకుంది.

''ఎక్కడ దొరికింది?''

''అమ్మగారూ! ఇల్లు వెంటనే మార్చేసెయ్యాలండీ నిజంగానే ఇది దయ్యాల కొంప'' అంది గౌరి వగరుస్తూ.



భర్త మరణంతో విమలాదేవి మనసు మూగబోయింది. జీవనసరళి మారిపోయింది. స్తబ్దుగా నిల్చున్న తోటలో శృతి రాకతో కోయిల గానం వినిపించింది. ఎన్నో సంవత్సరాల తరువాత అక్క మోములో చిర్నవ్వు గాంచిన రాగిణి భర్తను సంప్రదించి ఒక నిర్ణయానికి వచ్చింది.

పురిటికి అక్క వద్దకు వచ్చి వొట్టి చేతుల్తో తిరిగి వెళ్ళిన ఆమెను చాలా మంది అపార్థం చేసుకుని అనేక విధాల నిందించారు.

''ఆస్తి కోసం మంచి ఎత్తు వేసిందని'' వ్యాఖ్యానించారు. ఆమె దేనికీ జవాబివ్వలేదు.

ఆమె కళ్ళలో భయం ఇంకా రెపరెపలాడ్తూనే ఉంది.

''ఏం జరిగిందో, ఎక్కడ దొరికిందో చెప్పు సంజూ''

''బేబీ చాలా సేఫ్‌గా ఉంది ఆంటీ. తోటలో మామిడి పాదులో పడుకొని హాయిగా నిద్రపోతోంది''.

''సక్కగా పక్కేసి పడుకో యెట్టారు.. యెవరో..''

శృతి చేతులోని పాపను పరీక్షగా చూచింది విమలా దేవి. తల్లి పొత్తిళ్ళలోని వెచ్చదనం కలిగేలా జాగ్రత్తగా పక్కవేసి ఉన్ని మేజోళ్ళు ఉన్ని టోపి పెట్టివున్నాయి. నిశ్చయంగా ఇది దయ్యం పనే'' అంటున్న పనివార్ని గదిమి పంపేసింది విమలాదేవి. మరో ఊహకు తావు లేదన్నట్లు పాపను గట్టిగా హత్తుకుని పడుకుంది శృతి.

* * *

డిటెక్టివ్ ప్రతాప్ వస్తూనే ఇల్లు, తోట నిశితంగా

తిలకించాడు. ఇంట్లో వారందర్నీ పిలిపించి మాచి వాళ్ళతో మాట్లాడాడు.

''ఇంకెవ్వరూ లేరా?'' అన్నాడు.

''సంజూ బయటకు వెళ్ళాడు. వచ్చేస్తాడు.''

''సంజూ పూర్తి పేరిమిటి అతను మీకేమౌతాడు?''

''సంజయ్ వాడు నా తమ్ముని కొడుకు. శృతిని ఇచ్చి పెళ్ళి చేశాను.''

'చిన్నప్పటి నుండీ అనుకున్న సంబంధమా?''

''అలా ఏమీ లేదు. పెద్దయ్యాకనే ఒకరినొకరు ఇష్టపడితే చేశాము శృతి చదువు పూర్తి కాకపోయినాను. అది ఇంకా కాలేజ్‌కు వెళ్తానే ఉంది''

ప్రతాప్ శృతిని మాచి చిన్నగా నవ్వాడు.

నిన్నగాక మొన్ననే మైనారిటీ తీరిన వయసు, అమాయకతతో కూడిన చిరునవ్వు, మనో సౌందర్యాన్ని ప్రతిబింబించే కనుదోయి సింపిల్ అండ్ సూపర్బ్‌లా ఉంది.

''ఏమ్మా.. మీ భర్త ఏం చేస్తారు;''

శృతి తల దించుకుంది.

''అపుడే అంత వయసెక్కడండీ! వాడు పోయిన ఏడాదే డిగ్రీ పూర్తి చేశాడు.''

''అయితే ఖాళీగా ఉన్నాడన్న మాట.''

ఖాళీగానూ ఉండడు లెండి''

''అదేం?''

''ఈ కాలం కుర్రాళ్ళకు అంతా తొందరేను. సంపాదించి కుప్పలు పొయ్యాలనే ఆరాటం.''

అతని స్థితి గతులేమిటో తెలుసుకోవచ్చా?''

ఆమె మందహాసం చేసింది.

''నాకున్నదంతా వారికే చెందుతుంది.''

మీరిచ్చేది గాక అతనికి వేరే ఏమీ లేదా?''

''ఊహూ! అతనికి పాకెట్ మనీ కూడా నేనే ఇవ్వాలి. పైగా ఖర్చుదారి.''

''మీరేమో ప్రిన్సిపుల్‌గా ఖర్చు చేస్తారనుకుంటాను'' ఫలోత్తుల మధ్య విషయ సేకరణ చేయడంలో ప్రతాప్ ఘటికుడు.

ఆమె కాదనలేదు. నవ్వేసింది. శృతి కూడా కనుపించకుండా నవ్వింది.

ప్రతాప్ ఆదేశం మేర స్మృతికి ఆరుబయట అర్ధరాత్రి పూట పడుకోబెట్టబడినప్పటి దుస్తుల్ని తీసుకువచ్చింది శృతి. వాటిని పరీక్షించాక అడిగాడు. రోజూ ఇదే డ్రస్‌లో ఉంచుతోందా?''

''కానండీ?''

''ఇవన్నీ పాపవేనా?''

''కాను. నేనే అల్లాను. ఆ రగ్గు మాత్రం పోయిన ఎగ్జిబిషన్‌లో ఆంటీ కొన్నారు. అప్పటికింకా పాప పుట్టలేదు.

''రోజూ మీరు వీటిని వాడుతున్నారా?''

'లోపల పెద్ద చలి ఉండదని వాడటం లేదు ప్రస్తుతం''

అతడు వాటిని పరీక్షగా మాశాడు. ఎక్కువ చలిని ఆపగలిగేలా దృఢంగా చేయబడి ఉన్నాయి.

''వీటిని మీరు రోజూ ఎక్కడ పెడ్తారు?''

శృతి చెప్పింది. ప్రతాప్ ఆమెతోపాటు వారి గదిలోకి వెళ్ళి మరీ వాటి స్థానాన్ని మాచి వచ్చాడు.

వెళ్ళబోతూ మీకెవరిమీదనైనా అనుమానం ఉన్నదా? అన్నాడు విమలాదేవిని.

''లేదండీ శృతి భయపడిపోతోంది. వారం రోజుల నుండీ ఇదే తంతు కాబట్టి ఈ వాడలో అప్పుడే దయ్యాల కొంప అనే పేరొచ్చింది. రేపు అమ్మాలన్నా ధర పలకదు.''

''మీరీ ఇల్లు కొని ఎన్నాళ్ళయ్యింది?''

''స్మృతి పుట్టకముందే కొన్నాను. తను పుట్టాకనే గృహప్రవేశం చేశాము.''

''ఈ ఇల్లు ఎవరి పేరుమీద ఉంది.''


''ఆస్తులన్నీ నా పేరు మీదనే ఉన్నాయి.''

అతడు అడిగిన ఇంకా వంద ప్రశ్నలకు అవసరం ఉన్నవాటికీ లేనివాటికీ విమలాదేవి శాంతంగా జవాబిచ్చింది. అతను అడగని అనేక వివరాలు ఆమె చెప్పగా ప్రతాప్ ఓపిగ్గా విన్నాడు.

''మీరేం గాభరా పడకండి. నౌ యు ఆర్ అండర్ అవర్ సెక్యూరిటీ''

''థ్యాంక్యూ సర్.. బట్ ఐ యాం నాట్ యె ఫ్రెండ్ ఆఫిట్ అయితే ఇంటికే భూతాల బంగళా అని పేరొచ్చేసింది.''

''మీరు ఇల్లు అమ్మాలనుకుంటున్నారా?''






బెగ్గర్

''సార్ సార్... వొక్క నిమిషం'' బిచ్చగాడు ఆపాడు ధనకోటిని.

''నిన్న మీ జీతం పోయిందా సార్?''

''ఛ పైసల్తోసహా వుంది''

''మీ జేబు లో పర్స్ ఎవరైనా కొట్టేశారా?''

''జేబు తడుముకుంటూ కంగారుగా — వుంది చెప్పాడు.

''అమ్మయ్య. అయితే దానం చేయండి'' రుబాబుగా అడుగుతూ చేయి ముందుకు చాపాడు బిచ్చగాడు.

—ఆరెల్.లావణ్య (సికిందరాబాద్)

''శృతి విపరీతంగా భయపడి పోయింది. ఇంకా కొన్ని రోజులు గడిస్తే దానికి పిచ్చేక్కేలా ఉంది.''

''డోంట్ వర్రీ. ఐ షల్ సాల్వ్ ద ప్రోబ్లం''

ప్రతాప్ శెలవు తీసుకొని వెళ్ళిపోయాడు.

* * *

మరో నాలుగు రోజులు కూడా గతించిన వారం రోజుల మాదిరే గడచిపోయాయి. విమలాదేవి రోజూ డిటెక్టివ్ ప్రతాప్‌కు ఫోన్ చేయడమో లేకపోతే వెళ్ళి అతని ఆఫీసులో కలసిరావడమో చేస్తోంది. ఆలస్యం అవుతున్న కొద్దీ ఆమె అసహనం అధికం ఔతోంది. జనాలు ఆ ఇంటిని గూర్చి చెప్పుకునే చిత్ర విచిత్రాలు ఆమెను చేరి మరింత వ్యాకులపెడ్తున్నాయి. పైగా ఎంత మాపు చేసినా గూడా అర్ధరాత్రిళ్ళు పాప అదృశ్యం అవడం ఆపలేకపోతున్నారు. పనివాళ్ళు కూడా భయపడి అశ్రద్ధ వహిస్తున్నారు. గట్టిగా ఏమైనా అంటే పనిలోంచే వెళ్ళిపోయేటట్లున్నారు. వెళ్ళిన వాళ్ళు ఇంటని గూర్చి బయట ఏమి చేస్తారో?

శృతి ఎక్కువగా ఆలోచించి బ్రర పాడు చేసుకుంటోందని సంజయ్ ఆమెను బయటకు తీసుకు వెళ్ళాడు. స్మృతికి ఫారెక్స్ తినిపించి నిద్రపుచ్చుతుండగా ఫోన్ మ్రోగింది. పాపను భుజాన చిచ్చి కొడ్తూనే వెళ్ళి రిసీవ్ చేసుకుంది విమలాదేవి. ప్రతాప్ కంఠం వింటూనే నిటారుగా అయ్యింది. అతడు చెప్పింది వినగానే ఆమె ముఖం తెల్లగా పాలిపోయింది.

''మీరేం చెప్తున్నారో నా తలకెక్కడం లేదు'' అంది ఎట్టకేలకు గొంతు పెగల్చుకుంది.

''నాచురల్లీ ఇట్ టేక్స్ టైం. మీరు నేను చెప్పినట్లు చేయండి. స్మృతిని ఈ రాత్రి మీ వద్దనే పడుకోబెట్టుకొని



## తిండిపోతు

''చపాతీ తిన్నావా?'' సత్యమూర్తి అడిగాడు కుమార రత్నాన్ని

''వొకటి తిన్నా''

''పదిహేనేళ్ళవాడివి ఐదు తినాలి వొకటా?'' మందలించాడు.

''పదిహేనేళ్ళవాడు ఐదు తింటే నీకు నలభై అయిదేళ్ళు, తొమ్మిది చెపాతీలు మింగుతావా'' వెంటనే అడిగాడు కుమారరత్నం.

—ఆరెల్.లావణ్య (సికిందరాబాద్)

రోజులానే తలుపులు తీసే పడుకోండి. విమలాదేవి మరేమి మాట్లడలేకపోయింది.

ఫోన్ పెట్టేసి అస్తవ్యస్తంగా ఉన్న మనసును ఒక దారికి తెచ్చుకోను ప్రయత్నించింది.

పది గంటలకు సంజయ్ శృతి వచ్చారు. శృతి ఎప్పటిలా అమాయంగా నవ్వుతూ 'సంజయ్ నన్ను మూవీకి తీసుకువెళ్ళాడు ఆంటీ. అంతా కామెడీ. నువ్వూ చూడు ఆంటీ'' అంది గబగబా.

''అలాగే నమ్మా రేపు వెళ్దాం. ప్రశాంతంగా అంది సంజయ్ దిశ చూపులు త్రిప్పుతూ. అంటే ఆమెలోని కలవరాలన్నీ అణగిపోయాయి.

భోజనాలు చేసి పైకి వెళ్ళబోతూ సంజయ్, శృతీ విమలాదేవి గదిలోకి వచ్చారు పాపకోసం.

''శృతీ, బేబీ ఈ రోజునావద్దనే ఉంటుంది'' అంది. చాచిన చేతిని వెనక్కు తీసుకుంది శృతి.

''పాప పనులన్నీ పగలంతానువ్వే చేస్తావు. కనీసం రాత్రి అయినా హాయిగా నిద్రపో ఆంటీ'' అన్నాడు సంజయ్ సానుభూతిగా.

''బేబీకన్నా విశ్రాంతి నాకు ముఖ్యమా! బేబీని ఉంచి వెళ్ళండి'' శృతి తల ఊపింది.

''తలుపులు జాగ్రత్తగా వేసుకో ఆంటీ. అసలే నువ్వు కిటికీలు, తలుపులూ తీసే ఉంచుతావు'' అన్నాడు సంజయ్ బయటకు వెళ్తూ.

విమలాదేవి శాంతించిన హృదయంతో విశ్రమించింది. ఆమె మంచం ప్రక్కనే బేబీకాట్ మీద స్మృతి మైమరచి నిద్రపోతుంది.

డైనింగ్ హాల్లో గోడ గడియారం పన్నెండు గంటలయ్యిందని సమయాన్ని ప్రకటించింది. సుషుప్తి నిశీధివడిలో నిద్రావస్థలో ఊగుతోంది. విమలాదేవి గదిలోని బెడ్‌లైట్ ఆరిపోయింది. ఆవేశంతో, ఆవేదనతో, ఉత్కంఠతతో ఆమె హృదయ స్పందన అధికమయ్యింది.

గాలికి కిటికీ పరదాలు రెపరెపలాడుతున్నాయి. తెరచిన కిటికీల నుండీ ఆహ్లాదకరమైన గాలి ఆప్తమిత్రునిలా పలుకరించాలని తాపత్రయ పడ్తోంది. నెలరాజు దరహాసం నుండీ వెన్నెలవానలా కురుస్తోంది.

సన్నని పొడవైన ఆకారం యొక్క నీడ గోడమీద మెల్లగా నడుస్తూ వచ్చి విమలా దేవి మంచం ప్రక్కగా ఆగిపోయింది. కన్నులు మూసుకుని నిద్ర నటిస్తున్న విమలాదేవి శ్వాస గట్టిగా పీల్చి వదిలింది. తదేకంగా ఆమెను రెండు నిమిషాలు పరీక్షించిన ఆ ఆకారం స్మృతి మంచంలోపలకు వొంగి పాపను తీసుకోబోతుండగా

''ఆగు'' విమలాదేవి గర్జిస్తూ లేచినిలబడింది.

అతడు చేష్టలుడిగి నిల్చుండిపోయిన క్షణమే గదిలో లైటు వెలిగింది. అతడు అదేమీ గమనించుకునే స్థితిలో లేడు. తెల్లని కాంతిలో స్పష్టంగా కనిపిస్తున్న అతన్ని చూస్తూ ''సంజూ!'' అందామె.

ఈ దుర్ఘటన తన జీవితంలో తటస్థ పడకుండా ఉంటే ఎంత బాగుండేది అనిపించింది ఆమెకు.

ఒక పక్షం రోజుల కాలం గతంలోకి గతించిపోయి, ఆ సమయం మళ్ళా నాకొస్తే ఇలా జరగనివ్వను అనుకున్నాడు అతడు.

మధ్యనున్న మంచుముక్కను బ్రద్దలుకొట్టడం చాతగాని వారిలా ఇద్దరూ నిశ్చేష్టులై నిలబడి ఉండగా—

అపుడొచ్చాడు డిటెక్టివ్ ప్రతాప్ వారి మధ్యకు. సంజయ్ చేతిలోని పాప వలి దుస్తుల్ని మెత్తటి రగ్గును చూస్తూ అన్నాడు. మిస్టర్ సంజయ్ నీ బిడ్డమీద నీకున్న మమకారం,దయ్యాల కెందుకుంటుంది? అతి జాగ్రత్తగా తక్కువ గాలి వీచే చోట మెత్తని పక్క ఏర్పాటుచేసి వెచ్చగానే పడుకోబెట్టుకున్నావు కూతుర్ని. కంగ్రాచ్యులేషన్స్''

సంజయ్ ముఖం తెల్లగా పాలిపోయి, పెదాల తడి ఆరిపోయింది. అవమాన భారంతో అతడు తల ఎత్తలేకపోయాడు.

''సంజూ ఎందుకిలా చేశావు. పాప మీద కక్ష ఏమిటి నీకు. మీకప్పుడే పిల్లలు వద్దనుకుంటే నేనున్నానుగదయ్యా ఆ పసిదాన్ని బ్రతికించుకోను. శృతికి తెలిస్తే నిన్ను క్షమించగలదా?'' ఆవేదనగా అడిగింది విమలాదేవి అతని చేయిపట్టుకుని కుదుపుతూ.

ఆ మాటలు వినలేనట్లు సంజయ్ రెండు చేతులతో చెవులు మూసుకున్నాడు. తెల్లటి అతని ముఖం మందార పువ్వులా కందిపోయింది. అతడొక పసిపాకు తండ్రే కావచ్చును. కానీ క్రురతం పోయిన లక్షణాలు అతనిలో కనిపించటంలేదు.

''ఆంటీ అంతమాటనకు. ఐ లౌ మై చైల్డ్ విత్ ఆల్ మై హార్ట్. ఐ వాంట్ హర్ ప్లీజ్ ఆంటీ.. ఆ విధంగా ఆలోచించకు'' అతని కన్నుల్లోని తడి ట్యూబ్ లైట్ కాంతిలో తళుక్కున మెరుస్తోంది.

బిడ్డను కనకపోయినప్పటికీ ఆమె తల్లి అందరి అమ్మలానే పరిపూర్ణ మాతృత్వానికి చవిచూపిన స్త్రీ. ఎదురుగా ఉన్నది తన కొడుకులానే పెరిగిన తమ్ముని కొడుకు.

''మరెందుకు ఇలా చేశావురా?''

''అతడిపుడేమీ మాట్లాడలేదు. నేను చెప్తాను మేడం. సంజయ్ అతని మిత్రుడూ కలసి రియల్ ఎస్టేట్ బిజినెస్ స్టార్ట్ చేశారు. ఆస్తుల్ని చౌకగా తన పేర కొనడానికి బుక్ చేసుకుని ఎక్కువ ధరకు అమ్మడం వారి లక్ష్యం. ఆఫీస్ ఓపెన్ చేసి బోర్డు పెట్టుక్కూర్చుని నాలుగు నెలలైనా వొక్క కేసూ రాలేదు. ఇందుకోసం డబ్బు ఇచ్చిన అప్పులవాళ్ళు ప్రాణాలు కొరికేస్తున్నారు.?

''అవునా?'' అని సంజయ్‌ని కన్నులతోనే ప్రశ్నించాడు ప్రతాప్. కాదంటే చెప్పకోమని కొద్ది వ్యవధి కూడా ఇచ్చాడు.

సంజయ్ దించిన తల ఎత్తలేకపోయాడు.

''అయితే?'' ఆమెకు తెరలు మెల్లగా తొలగిపోతూ కొద్ది కొద్దిగా స్పష్టమౌతోంది.

''ఛారిటి స్టార్ట్స్ యెట్ హోం అని స్వంతంగా భావించబడ్తున్న ఇంటి అమ్మకంలో వ్యాపారానికి శ్రీకారం చుట్టదలిచాడు. అతనికేమో పెద్దకేసొకటి దొరికింది. మీరేమో ఇల్లు అమ్మరు. తన బిజినెస్సూ సెటప్ ఔతుంది. పురాతనమైన బంగ్లా అమ్మేసి ఆధునిక గృహానికి యజమాని కావచ్చు. ఒక దెబ్బకు రెండు పిట్టలు. యామై కరెక్ట్ మిస్టర్ సంజయ్. అన్నాడు దర్పంగా.

సంజయ్ సిగ్గుతో తల దించుకున్నాడు. అతడ్ని ఆ స్థితిలో చూసి విమలాదేవి విలవిల్లాడి పోయింది. సంజయ్ బాల్య దశ ఆమె కన్నుల ముందు కదలాడింది. ఎన్నో తప్పుల్ని ఆమె దండించింది, మరెన్నింటినో మన్నించింది. మన్నించక తన బిడ్డను తాను శపిస్తుందా?

సంజయ్ ఆమెను చదివేసినట్లు దగ్గరకు వచ్చి 'ఐ యాం సారీ ఆంటీ'' అన్నాడు గొంతు పెగుల్చుకుని—

''ఇట్సాల్ రైట్ మై చైల్డ్'' అందామె అతని వీపు చరుస్తూ.

''సో... నా డ్యూటీ ముగిసింది మేడం'' అన్నాడు ప్రతాప్.

''రేపే మీ బ్యాలెన్స్ ఎమౌంట్ పంపిస్తాను. మీరు చేసిన సహాయానికి కృతజ్ఞురాల్ని''

''ఇట్స్ ఒ.కె నా డ్యూటీ కాకపోయినప్పటికీ విత్ యువర్ కైండ్ పర్మిషన్ మీకో మాట చెప్పి వెళ్తాను.''

''విత్ ప్లెజర్''

''ఎదిగిన పిల్లలు ఎక్కువ కాలం ఇంకొకరి మీద ఆధారపడలేరు. అందునా పెళ్ళయ్యి తండ్రి కూడా అయిన వానికి మరీ దుస్సాధ్యం. సంజయ్ మీ దృష్టిలో చిన్నవాడే కానీ అతను అతని చుట్టూ ఉన్న సమాజం కాని అలా అనుకోవడంలేదు అతని కొక బాధ్యతను అంటగట్టడం వొక వ్యాపకాన్ని కలిగించటం మీ కర్తవ్యం. ఆంతరంగిక వ్యవహారాల్లో అంత అనవసరంగా జోక్యం చేసుకున్నట్లనిపిస్తే క్షమించండి.''

ఆమె పెదవులమీద ఎప్పటిలా చిరునవ్వు. పది రోజుల నుండీ పీడిస్తున్న సమస్య తెగిపోయింది. అతడు చేసిన శోధనయె గాక అతడిచ్చిన సలహా కూడా ఆమెను ముగ్ధురాలను చేసింది. 'ఐ థ్యాంక్యూ సో మచ్ మిస్టర్ ప్రతాప్'' అంది హృదయ భారం దిగిపోగా.

ప్రతాప్ గుడ్‌బై చెప్పి ఆ గది గుమ్మం దాటబోతుండగా ''సంజూనువ్వెళ్ళి వార్ని గేటు వరకూ పంపించిరా'' అంది.

సంజయ్ ప్రతాప్‌ను అనుసరించాడు.

ఇవేమీ తెలియని పాప అమ్మమ్మ వడిలో నిశ్చింతగా నిద్రపోతోంది.

*